

# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

శుక్రవారం 1 ఆగస్టు 2025 పేజీలు : 10


# ప్రజారోగ్యంపై శ్రద్ధ పెట్టాలి



- ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరగాలి
- నిజమైన అర్హులైన పేదలకు మాత్రమే ఇల్లు కేటాయించాం...
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి.....
- లిపరిసరాలు పరిశుభ్రత ఫ్రైడే -డ్రై డే
- కచ్చితంగా అమలు కావాలిలి
- జిల్లాలో ఎరువులు పురుగు మందులు కొరతలేదు
- రైతులకుఎమ్మార్పీ కంటే అధిక ధరలకు ఎరువులు పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు
- అల్లాదుర్గం మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

## పట్టదారుల వివరాలను పారదర్శకంగా ఎంక్వయిరీ చేయాలి

రీసర్వే చేసిన పట్టాదారుల వివరాలు, పహానీలోని వివరాలపై పారదర్శకంగా ఎంక్వయిరీ చేయాలని రాష్ట్ర సిసిఎల్ఎ, కమిషనర్ లోకేష్ కుమార్ , సర్వే సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు లు ఆయా జిల్లా కలెక్టర్ లను ను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సిసిఎల్ఎ సర్వే సెటిల్మెంట్ కమిషనర్ లోకేష్ కుమార్ హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) మాధురి , ఏడి ఎస్ ఎల్ ఆర్ ఐనేష్ ఆర్డీవో పాండు, , పాల్గొన్నారు.




# మహిళల, బాలికల భద్రతకె షి టీమ్స్



- మౌనం వీడి, నిర్భయంగా ముందుకు రండి,
- వేధింపుల నుండి బయటపడండి.
- ఫిర్యాదు వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

జిల్లా ఎస్పీ శ్రీ. డి. వి. శ్రీనివాస రావు

## హైవేల మీద కాదు.. పాదయాత్ర పల్లెల్లో చేయండి



- చౌటకూర్ నుంచి పోసానిపల్లి వెళ్లే రోడ్డు చెరువును తలపిస్తుంది
- మంత్రి నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నం
- గత ప్రభుత్వం చేసిన తప్పిదాలే ఇప్పుడు జరుగుతున్నాయి
- ప్రజా సమస్యలు తెలియాలంటే పాదయాత్ర రూటు మార్చండి
- భారతీయ జనతా పార్టీ చౌటకూర్ మండల అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్

# గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

**చేర్యాల జూలై31(ప్రజాజ్యోతి):** చేర్యాల పట్టణంలోని హెచ్ పి పెట్రోల్ పంపు వెనకాల ఉన్న చెట్లలో గంజాయి అమ్మడానికి ప్రయత్నిస్తున్న ఇద్దరు వ్యక్తులను సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, చేర్యాల పోలీసులు పట్టుకొని అరెస్ట్ చేశారు..చేర్యాల పట్టణానికి చెందిన నీలం చందు(20),ఆకుల హర్షవర్ధన్(21) అనే ఇద్దరు నిందితులు కలిసి గురువారం ఉదయం చేర్యాల పట్టణంలో హెచ్ పి పెట్రోల్ పంపు వెనకాల ఉన్న చెట్లల్లో గంజాయి అమ్మడానికి ప్రయత్నిస్తున్నారని నమ్మదగిన సమాచారం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, చేర్యాల పోలీసులు వెళ్లి రైడ్ చేసి పై నిందితులని పట్టుకొని విచారించగా హైదరాబాద్ లో గుర్తుతెలియని వ్యక్తి నుండి కొనుగోలు చేసుకుని తెచ్చామని తెలిపారు. పై నిందితుల వద్ద నుండి 180 గ్రాముల గంజాయి, సెల్ ఫోన్లు, స్కూటీ స్వాధీనం చేసుకుని పై నిందితులను అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కి పంపించడం జరిగిందని చేర్యాల సిఐ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు చేర్యాల సీఐ శ్రీను మాట్లాడుతు గ్రామాలలో మరియు హోటళ్లల్లో,కళ్ళు డిపోల వద్ద ఇతర ప్రదేశాలలో ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లు తెలిసిన,గంజాయి కలిగి ఉన్నారని సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లేదంటే డయల్ 100, సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారుల నెంబర్లు 8712667445, 




8712667446, 8712667447, లకుసమాచారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు ఏం చేస్తున్నారో ఎక్కడికి వెళుతున్నారు వారి కదలికలపై ఒక కన్నేసి ఉంచాలని తెలిపారు. గ్రామాలలో మరే ఇతర ప్రదేశాలలోనైనా గంజాయి కలిగి ఉన్న మరియు విక్రయించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఎస్ఐ నవీన్, టాస్క్ ఫోర్స్ పోలీసులు, మరియు చేర్యాల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన

మాజీ ఎంపీటీసీ శనిగరం బాబు స్వాతి

**నంగునూరు( ప్రజా జ్యోతి) సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం లో నర్మెట** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో దాతల పాత్ర మరువలేనిదని జిల్లా సెక్టోరియల్ అధికారి రామస్వామి అన్నారు. గురువారం నంగునూరు మండలం నర్మెట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో దాత మాజీ ఎంపీటీసీ శనిగరం స్వాతి- బాబు దంపతులు విద్యార్థులకు రూ. 18 వేల విలువగల ప్రీ ప్రైమరీ పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు ప్రధానోపాధ్యాయులు ఎనగందుల మనీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఎస్ ఓ రామస్వామి, మండల విద్యాధికారి తగిరెడ్డి దేశరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు దాతలు ముందుకు రావాలని కోరారు. దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రగతి పలోకి పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతామన్నారు. అనంతరం హెచ్ఎం మనీష్ కుమార్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి దాతల సహకారం గొప్పదని, దాతలు శనిగరం బాబు స్వాతి 




అభినందించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ లింగంపల్లి రజిత కుమార్, ఉపాధ్యాయులు తహసీన్ సుల్తానా, హర్షద్, ఈ కార్యక్రమంలో,సునీత, లలిత, నిఖిల, సంధ్య రవీందర్ శ్రీకాంత్ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## 13 ఏళ్ల బాలికతో 40 ఏళ్ల వ్యక్తికి పెళ్లి మ్యారేజీని ఆపిన అధికారులు

**హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లా నందిగామలో దారుణం చోటు చేసుకుంది. పేదరికం కారణంగా 13 ఏళ్ల బాలికకు ఆమె తల్లి 40 ఏళ్ల వ్యక్తికి ఇచ్చి బలవంతంగా పెళ్లి చేసింది. అయితే చదువుకోవాలనే ఆశతో ఆ బాలిక ధైర్యంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని ఆశ్రయించింది. పోలీసులు వెంటనే స్పందించి బాలిక తల్లి, వరుడు, మధ్యవర్తి, పూజారిపై బాల్య వివాహాల నియంత్రణ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ప్రస్తుతం బాలికను రెస్క్యూ హోమ్‌కు తరలించారు.ఆటపాటలతో, అల్లరితో గడిచిపోవాల్సిన వయసు. పుస్తకాల ప్రపంచంలో విహరిస్తూ.. ఉజ్వల భవిష్యత్తు కోసం కలలు కనాల్సిన సమయం. కానీ పేదరికం ఆ పసి జీవితాన్ని నరక కూపంలోకి నెట్టేసింది. ఒక తల్లి తన పేదరికాన్ని గెలిపించుకోవాలని.. 13 ఏళ్ల కూతురి కలను చెరిపేసి 40 ఏళ్ల వ్యక్తికి ఇచ్చి పెళ్లి చేసింది. అయితే చదువుకోవాలన్న బలమైన ఆకాంక్షే ఆ బాలికకు ధైర్యం ఇచ్చి తన జీవితాన్ని తనే మార్చుకునేలా చేసింది. తన జీవితంపై పెత్తనం చెలాయించేందుకు ప్రయత్నించిన వారందరినీ ఎదిరించి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని ఆశ్రయించింది. తల్లి బలవంతాన్ని, సమాజ కట్టుబాట్లను ధైర్యంగా ఎదిరించి తన చదువుకై పోరాటం చేసి నరకం నుంచి బయటపడింది.వివరాల్లోకి వెళితే.. రంగారెడ్డి జిల్లా నందిగామకు చెందిన ఒక మహిళకు భర్త చనిపోవడంతో కూలీ పనులు చేసుకుంటూ తన ఇద్దరు పిల్లలను పోషించుకుంటోంది. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల కారణంగా.. ఆమె తన 8వ తరగతి చదువుతున్న 13 ఏళ్ల కుమార్తెకు పెళ్లి చేయాలని నిశ్చయించుకుంది. ఈ క్రమంలో ఓ మధ్యవర్తి సాయంతో 40 ఏళ్ల వ్యక్తికి ఆస్తి ఉందని చెప్పి బాలికతో పెళ్లిని కుదిర్చారు. మే 28న బాలిక ఇష్టానికి వ్యతిరేకంగా ఓ దేవాలయంలో బలవంతంగా బాల్య వివాహం జరిపించారు.అయితే తనకు పెళ్లి ఇష్టం లేదని, చదువుకోవాలని ఉందని ఆ బాలిక తన మనసులో బాధను స్నేహితులకు చెప్పుకుంది. ధైర్యం చేసి తన పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని ఆశ్రయించి మొత్తం విషయాన్ని వివరించింది. బాలిక ఆవేదనను విన్న ప్రధానోపాధ్యాయుడు వెంటనే ఆమెను నందిగామ తహసీల్దార్ వద్దకు తీసుకెళ్లారు. తహసీల్దార్ సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తు ప్రారంభించారు. బాలిక ఫిర్యాదు ఆధారంగా.. పోలీసులు ఆమె తల్లి, బాలికను పెళ్లి చేసుకున్న చేవెళ్ల మండలం కందవాడకు చెందిన శ్రీనివాస్ గౌడ్, పెళ్లి కుదిర్చిన మధ్యవర్తి,

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్

రామారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్





**రాయపోల్ జూలై 31 ప్రజా జ్యోతి.** సిద్దిపేట జిల్లా రాయ పోల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని ఉద్యోగుల హాజరు రిజిస్టరు, ఓపి రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్ మొదలైనవి పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలు మందుల గురించి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బల్ల మహారాజు మరియు ఇతర సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో పారిశుద్ధ్య నిర్వహణను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం రాయపోల్ మండలం రామారం గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి సంబంధిత లబ్ధిదారులతో మాట్లాడారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకున్న ప్రతి ఒక్కరికి డబ్బులు మంజూరి అవుతాయని ఇండ్లు లేని నిరుపేద ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తనిఖీలో భాగంగా కొంతమంది లబ్ధిదారులు తమకు బిల్లులు రాలేదని అడిషనల్ కలెక్టర్ గారిని అడగగా అక్కడి నుంచే పిడి హౌసింగ్ గారితో మాట్లాడగా, సాంకేతిక కారణాల వలన రామారం గ్రామ పంచాయతీకి సంబంధించిన రెండు బిల్లులు నిలిచిపోయాయని త్వరలోనే పెండింగ్ లో ఉన్న అట్టి బిల్లులు చెల్లిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పోతరాజు బాలయ్య తహసిల్దార్ కృష్ణమోహన్ ఎంపీఓ శ్రీనివాస్ ఎంఈఓ సత్యనారాయణరెడ్డి పంచాయతీ కార్యదర్శి మాధవి ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చిక్కిన చిరుత

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని నార్సింగి ప్రాంతాల్లో సంచరిస్తూ.. స్థానికులను తీవ్ర భయాందోళనకు గురిచేస్తున్న చిరుత ఎట్టకేలకు ఫారెస్ట్ అధికారుల చెతుకు చిక్కింది. గత కొన్ని రోజులగా నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఫారెస్ట్ ట్రెక్ పార్కులో సంచరిస్తున్న ఒక చిరుత పులి. గత గురువారం స్థానికంగా విధులు నిర్వహిస్తున్న ఒక అధికారి కంటప డింది. దీంతో భాయందోళనకు గురైన సదురు అధికారులు ఉన్నాధికారులకు సమాచారం అందించారు. దీంతో రంగంలోకి దిగిన ఫారెస్ట్ అధికారులు గత వారం రోజులుగా చిరుత ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# మహిళల, బాలికల భద్రతకె షి టీమ్స్

మౌనం వీడి, నిర్భయంగా ముందుకు రండి,
వేధింపుల నుండి బయటపడండి.
ఫిర్యాదు వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.
జిల్లా ఎస్పీ శ్రీ. డి. వి. శ్రీనివాస రావు



మెదక్ (ప్రజాజ్యోతి) ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712657963, పోలీస్ లకు ఫోన్ చేసి పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావ్ తెలిపారు. గురువారం జిల్లా కార్యాలయం లో ఎస్పీ మాట్లాడుతూ... ఫిర్యాదు అందిన వెంటనే ఆ ప్రదేశానికి చేరుకుంటామని మరియు ఫోన్ చేసిన వారి నెంబరు పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. మహిళలు మరియు బాలికల రక్షణ గురించి షీటీమ్స్ పని చేయడం జరుగుతుందన్నారు, మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే వాట్సప్ నెంబర్ కు ఫోన్ చేసి తెలపాలని మీకు తెలియకుండా పోలీసులు సివిల్ డ్రెస్ లలో ముఖ్య కూడళ్లల్లో తిరుగుతున్నారని అలాగే చదువుకునే విద్యార్థినిలకు 18 సంవత్సరాలు నిండ కుండానే వివాహము చేస్తున్నట్లుగానే తెలిస్తే వెంటనే 1098 కు తెలియజేయాలని మరియు యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ యూనిట్ ను మెదక్ జిల్లాలో ప్రారంభించడం జరిగిందన్నారు. మనుషుల అక్రమ రవాణా జరిగితే వెంటనే సమాచారం అందించాలని ఆర్గనైజ్డ్ నేరాలు చేసే వారిపై ఫిర్యాదు చేయాలని సూచించారు. మెదక్ షీటీమ్స్ జులై నెలలో ఇప్పటి వరకు నిర్వహించిన అవేర్నెస్ 03 ఎఫ్ఐ ఆ ర్ లను మరియు 16 ఈ -పెట్టి కేసులను నమోదు చేయడం జరిగినదన్నారు.రెడ్ హాండ్ గా తూప్రాన్ సబ్ డివిజన్ లో 39 మందిని, మెదక్ సబ్ డివిజన్ లో 29 మంది మొత్తం 68 మందిని పట్టుకుని కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. షీ టీమ్స్ బృందాలు 54 అవగాహన కార్యాక్రమాలను ప్రభుత్వ కళాశాలలో, ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించడం జరిగింది. ఈ షీ టీం బృందాలు తూప్రాన్ డి.ఎస్.పి .నరేందర్ గౌడ్ మరియు మెదక్ డి.ఎస్.పి .ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో షీటీమ్స్ బృందాలు పని చేయడం జరుగుతుందని. షీటీమ్ సిబ్బంది కానిస్టేబుళ్లు ప్రమీల , విజయ్, స్వరూప, గంగామణి వారి వారి డివిజన్ల వారిగా విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ లో ఎస్సై మహమ్మద్ గౌస్ పాత్ర కీలకం

పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ గడపాలి
జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు
శాలువా, పూలమాలతో సత్కరించి సాదరంగా సాగనంపిన జిల్లా ఎస్పీ




కొల్చారం మెదక్ (ప్రజాజ్యోతి) సుదీర్ఘకాలం పోలీసు వ్యవస్థకు సేవలందించి పదవీ విరమణ పొందుతున్న కొల్చారం ఎస్సై. మహ్మద్ గౌస్ ని జిల్లా పోలీసు కార్యాలయానికి ఆహ్వానించి పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించి న్నారు.మొదటగా మహ్మద్ గౌస్ ని జిల్లా ఎస్పీ పూలమాల శాలువా తో సత్కరించి బహుమతి ప్రధానం చేసి అభినందించి చారు. ఎలాంటి రిమార్కులు లేకుండా సర్వీసును పూర్తి చేసి పదవీ విరమణ పొందడం అభినందనీ యమని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థకు చేసిన సేవలు మరువలేనివని, పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సంతోషంగా జీవించాలని తెలియజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 1983వ సంవత్సరంలో మహ్మద్ గౌస్ పోలీసు కానిస్టేబుల్ గా జిల్లా పోలీసు వ్యవస్థలోకి అడుగుపెట్టి 42 సంవత్సరాల పాటు పోలీసు వ్యవస్థకు సేవలు అందించారు.మహ్మద్ గౌస్ 2014లో ఎస్సై గా ప్రమోషన్ పొందడం జరిగింది.ఉమ్మడి జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ లో ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు నిర్వహించడం జరిగింది.ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సేవలందించి ప్రజల మన్ననలను పొందిన ఎస్సైగురువారం పదవి విరమణ పొందారు.శాంతి భద్రతల పరిరక్షణలో తన వంతు పాత్రను పోషించడం జరిగింది.ముఖ్యంగా తన సర్వీసు మొత్తాన్ని ఎలాంటి రిమార్కులు లేకుండా పూర్తి చేసినందుకుగాను ప్రభుత్వం గుర్తించి సేవ, ఉత్తమ సేవా పథకాలతో గౌరవించింది. ఎస్సై మహ్మద్ గౌస్ ని చివరగా జిల్లా ఎస్పీ మరియు సిబ్బంది కరతాల ధ్వనులతో అభినందనలు తెలియజేసి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్ మెదక్ డియస్పి ప్రసన్న కుమార్, తూప్రాన్ డియస్పినరేందర్ గౌడ్, సైబర్ క్రైమ్ డియస్పి సుభాష్ చంద్ర బోస్,ఏ ఆర్ డియస్పి రంగా నాయక్ మరియు జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సేంద్రీయ సాగు హరిత ఎరువులు పై రైతులకు అవగాహన

◦ వ్యవసాయ నిపుణుడు మన దీప్




చిన్నశంకరంపేట( ప్రజాజ్యోతి) వ్యవసాయ పద్ధతుల పై రైతులకు మండల పరిధిలోని మడూర్ గ్రామంలో రైతులకు సైఘల్ ఫౌండేషన్ పరివర్తన ప్రాజెక్టు ఆధ్వర్యంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేసి వ్యవసాయ యజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ విస్తీర్ణ అధికారి శేఖర్, పంచాయతీ కార్యదర్శి మన దీప్, ఫౌండేషన్ పరివర్తన ప్రాజెక్ట్ వ్యవసాయ నిపుణులు మన దీప్ మాట్లాడుతూ, వ్యవసాయ రంగం పద్ధతులపై సేంద్రియ ఎరువు, సేంద్రీయ సాగు, హరిత ఎరువులు, ఎండు నూనె పంటల సాగు, పురుగు నియంత్రణ విధానాలు, వ్యవసాయ సంబంధిత అంశాలపై రైతుల భాగస్వామ్యంతో వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపడుటకై దృష్టి పెట్టి పాదయావరణ సుస్థిరతను ప్రోత్సహించేలా రైతులు ముందుకెళ్లవలసిన పరిస్థితి ఉందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెగల్ ఫౌండేషన్ బృందం కావ్య రెడ్డి, గ్రామ ఫీల్డ్ ఆఫీసర్ విక్రాంత్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గౌతమ్ రైతులు పాల్గొన్నారు

## మిర్జాపల్లి లో పౌర హక్కుల దినోత్సవం



చిన్నశంకరంపేటే(ప్రజా జ్యోతి) పౌర హక్కుల దినోత్సవం చిన్నశంకరంపేట మండల పరిధి మిర్జాపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సివిల్ రైడ్ డే నిర్వహించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు మాట్లాడుతూ, గ్రామాలలో ఐక్యమత్యంగా కలిసి ఉండాలని, కులమత బేధాలు సృష్టించి ఘర్షణ వాతావరణం లేకుండా చూడాలని, రెండు గ్లాసుల పద్ధతి విడనాడాలని, మనమందరం అని సోదర భావంతో గ్రామంలో కలిసి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు

## అభయాంజనేయ స్వామి దేవాలయం వార్షికోత్సవంలో పాల్గొన్న

-ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి.



పటాన్ చెరు/ప్రజాజ్యోతి పటాన్ చెరు డివిజన్ పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీలో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా గురువారం ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు అమరేందర్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 72 గంటల నిరాహార దీక్షను జయప్రదం చేయండి

బీసీల రిజర్వేషన్ పై అండగా నిలిచిన కవితక్కకు అండగా ఉందాం

బీసీ బిల్లు సాధనకై అందరం కలిసి పోరాడుదాం

కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ పేరుతో బలహీన వర్గాలకు బలమైన వెన్నుపోటు పొడిచింది

తెలంగాణ రాష్ట్ర యు పీఏఫ్ నాయకులు

పడిగే ప్రశాంత్ ముదిరాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి )** బీసీ బిల్లుకై తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేపట్టే నిరాహార దీక్షను జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర యు పీఏఫ్ నాయకులు పడిగే ప్రశాంత్ ముదిరాజ్,జిల్లా నాయకులు రమేష్ గౌడ్ లు జెండా ఊపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రారంభించగా అందులో భాగంగా మెదక్ జిల్లా కేంద్రంలో గురువారం ఐ బి గెస్ట్ హౌస్ లో 72 గంటల నిరాహార దీక్ష జయప్రదం చేయలంటూ పోస్టర్ ను మెదక్ జిల్లా నాయకులు రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి మరియు యునైటెడ్ పూలే ఫ్రంట్ రాష్ట్ర నాయకులు పడిగే ప్రశాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా న్యాయమైన డిమాండ్ కోసం 5,6,7 తేదీలలో మూడు రోజుల పాటు 72 గంటలు హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద చేపట్టే నిరాహార దీక్షను జయప్రదం చేసేందుకు బీసీలను చైతన్యం చేసి మేధావుల్ని బీసీ సంఘం నాయకుల్ని అందరిని కలుపుకొని బిసి బిడ్డలందరూ ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీ వేదికగా నిరసన కార్యక్రమం చేపడతామని రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర మంత్రులు చెప్తున్నారు. అందరూ కదలి రావాలి అని అంటున్నారు. కానీ రాష్ట్రంలో అఖిలపక్షం ఏర్పాటు చేసి అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున అందరికీ ఆహ్వానాన్ని పంపి కేంద్రం పైన ఒత్తిడి తెవాలన్నారు. అది కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ ని పేరు చెప్పుకుంటూ రోజులు గడుపుతున్నారనీ తప్ప ఇప్పటివరకు స్పష్టత కూడా లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి. బీసీ బిడ్డలు ఓట్లకు మాత్రమే వాడుకుంటున్నారని ఆరోపించారు.రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ బిడ్డలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని పడిగే ప్రశాంత్ ముదిరాజ్ హెచ్చరించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 72 గంటల నిరాహార దీక్షకు పెద్ద సంఖ్యలో పాల్గొంటామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, మల్లేశం, రాజు, రామకృష్ణ, మహేష్, మహిపాల్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడూ చట్టాన్ని గౌరవించాలి

-గీతంలో మాజీ జడ్జి డా. హేమంత్‌కుమార్ సూచన




**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** మన దేశంలోని ప్రతి పౌరుడు చట్టాన్ని గౌరవించాల్సిన అవసరం ఉందని, లేదంటే కోర్టు పరిధిలో తదుపరి పరిణామాలకు సిద్ధంగా ఉండాల్సి వస్తుందని మాజీ జిల్లా-సెషన్స్ జడ్జి, తెలంగాణ ఎన్నికల సంఘం న్యాయ సలహాదారు డా. డి. హేమంత్ కుమార్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో తొలి ఏడాది ప్రేరణ కార్యక్రమం 2025లో భాగంగా గురువారం జరిగిన ఆతిథ్య ఉపన్యాసంలో ఆయన ప్రసంగించారు. చట్టపరమైన హక్కులు, బాధ్యతలపై విద్యార్థులకు వివరించారు. ర్యాగింగ్, పోక్సో, మాదకద్రవ్యాలు, రాజ్యాంగ హక్కులు వంటి అంశాలపై స్పష్టతనిచ్చారు. జిల్లా న్యాయ సేవా సంస్థల ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి పెట్టాలని ఆసక్తి, ఏకాగ్రత, పునఃసమీక్ష (ఐసీఆర్ సూత్రం)తో అభ్యాసం కొనసాగించాలని సూచించారు.

# పర్మిషన్ లేకుండా వెంచర్లు వేసిన వారిపైన చర్యలు తీసుకోవాలి.


సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి నల్లవల్లి రమేష్



**కల్హే ర్. 31.జూలై. ప్రజా జ్యోతి** పర్మిషన్ లేకుండా వెంచర్లు వేసిన వారి పైన చర్యలు తీసుకోవాలని నారాయణఖేడ్ కార్యాలయంలోని డిఏఓ అనిత గారికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. సందర్భంగా సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ.. నారాయణఖేడ్ ప్రాంతంలోని నాగలిగిద్ద, నారాయణఖేడ్, కంగ్టీ కల్హే ర్. మండల కేంద్రాలలో పర్మిషన్ లేకుండా వెంచర్లు వేసి గుంటలు లెక్క విచ్చలవిడిగా కొనుగోలు చేస్తున్నటువంటి పరిస్థితి ఉంది. కొనుగోలు చేసిన వారికి స్థలం ఎక్కడుందో చూయించకుండా కాలయాపన కాలయాపన చేస్తున్నారు.అదేవిధంగా వెంచర్లలో భూమి నాలకింద కన్వర్ట్ చేయకుండా కొన్నది కొన్నట్లుగానే వెంచర్లు వేసి గుంటలాగ అమ్ముతున్నారు. అటు ప్రభుత్వానికి ఆదాయం రాకుండా కొన్న వాళ్లకు న్యాయం చేయకుండా అటు ప్రభుత్వానికి,ఇటు పెద ప్రజలను మోసం చేస్తున్నారు కాబట్టి వెంటనే అధికారులు స్పందించి గుంట లెక్క అమ్మి రిజిస్ట్రేషన్లను ఆపి వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా బాధితులు ఎవరైతే ఉన్నారో వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా వైద్యాధికారి శ్రీరామ్



కొల్చారం ( ప్రజాజ్యోతి ) సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ సిబ్బందికి సూచించారు. రోగుల పట్ల సద్భావనతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని తెలిపారు. గురువారం కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. శ్రీరామ్ మరియు జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ హరిప్రసాద్ లు ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డ్ లను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న గదులన్నింటినీ తనిఖీ చేశారు. అదేవిధంగా స్టాఫ్ అందరికీ సూచనలు సలహాలు ఇచ్చారు. ఇక్కడ రోగులకు అందించే సర్వీసు చాలా బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విధంగానే నిత్యం మీ వీదులు నిర్వహించుకోవాలన్నారు. మీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఆరోగ్య కేంద్రంలో ఎం ఎల్ హెచ్ పి గ్లోరీ ప్రియాంక, యేసుమని పిహెచ్ ఎన్, ఫార్మసిస్ట్ సరిత,ఆయుష్ పార్మా రజిత , స్టాఫ్ నర్సులు జోష్ణ స్రవంతి,ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఉన్నారు.

## అసెంబ్లీ మీడియా అడ్వైజరి కమిటీ సభ్యుడిగా సీనియర్ జర్నలిస్ట్ నయీమ్ వజాహత్

అభినందించిన మెదక్ ఉర్దూ జర్నలిస్ట్ లు




మెదక్ (ప్రజాజ్యోతి ) తెలంగాణ అసెంబ్లీ మీడియా అడ్వైసరి కమిటీ సభ్యుడిగా సీనియర్ జర్నలిస్ట్ నయీమ్ వజాహత్ నామినేట్ అయిన సందర్భంగా, గురువారం హైదరాబాద్ లో మెదక్ కు చెందిన ఉర్దూ జర్నలిస్టులు ముహమ్మద్ రియాజుద్దీన్, సయ్యద్ సప్టర్ అలీ మరియు ముహమ్మద్ ఇంతియాజుద్దీన్ హైదరాబాద్ లో ఆయనను కలిసి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. సియాసత్ టీవీ ఇన్చార్జ్ ముహమ్మద్ రియాజ్ అహ్మద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆగస్టు 5వ తేదీన సంగారెడ్డి జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయం వద్ద తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయండి.

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ

**కల్హే ర్/ నారాయణఖేడ్/ 31.జూలై ప్రజా జ్యోతి .** యూఎస్‌పీసీజి ఉపాధ్యాయ, పాఠశాల విద్యారంగ సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో (యూఎస్‌పీసీ )ఆగస్టు 5వ తేదీన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జ్ఞానమంజరి గారు కోరారు. ఈరోజు నారాయణఖేడ్ మండలంలో జరుగుతున్నటువంటి స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను వారు సందర్శించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు రాష్ట్రంలో చాలా జిల్లాల్లో ఆగస్టు 1,2 తేదీలలో జరుగుతున్నందున సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఆగస్టు ఒకటో తేదీన తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని ఆగస్టు 5వ తేదీన మార్చడం జరిగిందని,అదేవిధంగా సీపీస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని,



పిఆర్సి రిపోర్టుని తెప్పించుకొని బహిర్గతపరిచి సంఘాలన్నిటిని పిలిపించుకొని 2023 జూలై నుండి పిఆర్సి పిట్మెంట్ 50 అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న జెడ్పి జిపిఎఫ్, టీఎస్ జిఎల్ఐ, సరెండర్ లీవ్స్ మరియు పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయ

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి







రెండు రోజులలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బోరు మంజూరు

పోల నవీన్ సేవలు అభినందనీయం

ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూలై 31** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తెలిపారు గురువారం రోజున మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బి ఆర్ఎస్ యువ నాయకుడు పోల నవీన్ 50 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన వంట గదిని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఉద్యోగాలు సంపాదించాలన్నారు పాఠశాలకు రెండు రోజులలో బోరు మంజూరు చేయడం జరుగుతుందని నవీన్ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని పాఠశాల అభివృద్ధికి దాతల సహాయం ఎంతైనా అవసరమన్నారు అదేవిధంగా ట్రాన్స్ఫార్మర్ డిడి నిర్మించిన పోల నవీన్ ను సునీత లక్ష్మారెడ్డి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలిత మాట్లాడుతూ నవీన్ వంటగది నిర్మించి ఇవ్వడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రముఖ నాయకులు దుర్గా రెడ్డి మహిపాల్ రెడ్డి కాంతారావు నాయికోటి రాజు యువ నాయకుడు సందీప్ రాజశేఖర్ అమర్ సింగ్ కిషోర్ గౌడ్ సాయి గౌడ్ మాణిక్య రెడ్డి ప్రతాప్ గౌడ్ రవి సాగర్ కిషోర్ గౌడ్ పురుషోత్తం సంతోష్ చంద్రం దుర్గా గౌడ్ విరామ ఉపాధ్యాయులు పుండరీకమ్ గౌడ్ పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఆటో ట్రాలీని ఢీ కొట్టిన బైక్

› ఒకరికి తీవ్ర గాయాలు ఏ-మరొకరికి పరిస్థితి విషమం

దిశ, చిన్నశంకరంపేట



ఆటో ట్రాలీని వెనకాల నుండి వస్తున్న బైక్ ఢీకొనడం ఒకరికి తీవ్ర గాయాలు, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసుల కథనం ప్రకారం గురువారం సాయంత్రం చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ తాండ పంచాయతీకి చెందిన లంబాడి రమేష్, విక్రం, సుధాకర్ ముగ్గురు కలిసి బైక్ పై మెదక్ వెళుతున్న క్రమంలో ఖాజాపూర్ శివాలు ముందుగా వెళు తున్న ఆటో ట్రాలీని వెనకాల నుండి బలంగా ఢీకొట్టడంతో బైక్ పై ఉన్న ముగ్గురు ఎగిరిపడి పొలం పొలం గట్టుపై పడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి శత గాత్రులను ఒకరిని రామాయంపేట ప్రభుత్వాసుపత్రికి, ఇద్దరిని హైదరాబాద్ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు పూర్తి వివరాలు తెలియవలసి ఉంది

## నిస్వార్థ సేవకుడు డిపో సూపర్వైజర్ మొగులయ్య ఘనంగా వేడుకలు పలికిన డిపో సిబ్బంది



**కల్హే ర్. 31.జూలై. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని ఏకైక బస్సు డిపో కలిగి ఉన్న నారాయణఖేడ్ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు.నిస్వార్థ సేవతో సేవలు అందించిన సూపర్వైజర్ బి మొగు లయ్య రిటైర్మెంట్ అవ్వడం జరిగినది 37 సంవత్సరాలు ఎలాంటి పనిష్మెంట్ లేకుండా చాలా జాగ్రత్తగా డ్యూటీ చేయడం జరిగినది. డిపో మేనేజర్ మాట్లాడుతూ డిపోలో ఇంతమంది సూపర్వైజర్లలో చాలా నెంబర్ వన్ సూపర్వైజర్ అని కొనియాడారు నారాయణఖేడ్ డిపోలో అందరికీ భోజనాలు అరేంజ్ చేయడం జరిగింది మొగులయ్య. కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఆర్టీసీ ఉద్యోగులు అందరు కూడా ఘనంగా మొగులయ్య సన్మానించడం జరిగినది. డిపో మేనేజర్ మల్లేశం అసిస్టెంట్ మేనేజర్ నరసింహులు మెకానికల్ ఇంజనీర్ దశరథరావు సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నందులాల్ సెక్రటేరియట్ కానిస్టేబుల్ సత్యనారాయణ. వెల్ఫేర్ బోర్డు మెంబర్ బీరప్ప. ఘనంగా సన్మానించి వీడ్కోలు నిర్వహించడం జరిగింది

## గురుపీఠంలో సుహాసిని రెడ్డి ప్రత్యేక పూజలు

**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 31:**శివ్వంపేట మండలం గూడూర్ లోని శ్రీ గురుపీఠం లో కొలువైన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం,శ్రీ షిరిడి సాయిబాబా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి దర్శించుకొని పీఠం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు భక్తులు కూడా మూల మూర్తులను గురుపీఠం దేవాలయంలో శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో,శ్రీ దత్తాత్రేయ మహాస్వామి గురుపరంపరులు, సాయిబాబా దేవతల యొక్క ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉంటాయని వారికి ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలు లభించాలని శ్రీ గురుపీఠం ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ పెద్దగౌని శివకుమార్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, జిన్నారం పెద్దగౌని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ సిబ్బంది కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్, బల్కంపేట భాస్కర్,భక్తులు తదితరులు ఉన్నారు.

# ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ అడ్మిషన్ పేరుతో పైసా వసూల్.

**కల్హే ర్./నారాయణఖేడ్. 31.జూలై. ప్రజా జ్యోతి** వసూలు చేసిన డబ్బంతా పిల్లల తల్లిదండ్రులకు ఇప్పించాలి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కింది దొడ్డి సతీష్ సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ ఆర్డిఓ కార్యాలయంలో డీఏవో అనిత గారికి వినతి పత్రం అందించడం జరిగింది. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కిందిదొడ్డి సతీష్ మాట్లాడుతూ నారాయణఖేడ్ ప్రాంతంలోని నాగలిగిద్ద మండల కేంద్రంలో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ అడ్మిషన్ పేరుతో పిల్లల తల్లిదండ్రుల దగ్గర ఒక్క అడ్మిషన్ ఫీజు 500 నుండి 1000 రూపాయల వరకు వసూలు చేస్తా ఉన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ఫ్రీగా అడ్మిషన్లు చేసుకోవాల్సింది పోయి అక్కడ ఉన్న ప్రిన్సిపాల్ విద్యార్థుల అన్నారు.విద్యార్థులే నేరుగా ఎస్ఎఫ్ఐ నాయకులను సంప్రదించగా మేము అక్కడ ఉన్న ప్రిన్సిపాల్ తులసిరాం సర్కు అడ్మిషన్ పేరుతో కాల్ చేస్తే మీరు కాబట్టి 500 వందలు తీసుకుంటాము మిగతా వాళ్లకు 1000 రూపాయలు తీసుకుంటామనడం జరిగింది కాబట్టి వెంటనే అధికారులు స్పందించి ఆయన పైన చర్యలు తీసుకోవాలని



డిమాండ్ చేశారు.గురుకుల పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద వసూలు చేసిన డబ్బంతా తిరిగి విద్యార్థులకు ఇప్పించాలని కోరుతున్నాము లేని యెడల కలెక్టర్ మేడం దృష్టికి తీసుకెళ్ళి ఆ ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయించే వరకు వదిలిపెట్టమని హెచ్చరించారు. ఎస్.ఎఫ్.ఐ నాయకులు అరుణ్ తదితరులు పాల్గొన్నారు...

# ఆపరేషన్ ముష్కన్ నిరంతరం సాగె ప్రక్రియ




**బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలి.**

**లిఆపరేషన్ ముస్కాన్ లో నెల రోజుల వ్యవధిలో 140 మంది పిల్లలను రెస్క్యూ చేసి సిడబ్ల్యూసి ముందు హాజరు**

**తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి అప్పగించడం జరిగింది**

**జిల్లా వ్యాప్తంగా నెల రోజుల వ్యవధిలో 90 కేసుల నమోదు**

**అన్ని శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు**

**జిల్లా ఎస్పీ. శ్రీ. డి. వి. శ్రీనివాస రావ్**

**మెదక్ (ప్రజాజ్యోతి )** రాష్ట్రవ్యాప్తంగా జూలై 1వ తేదీన ప్రారంభమైన ఆపరేషన్ ముస్కాన్ నెల రోజుల వ్యవధిలో మెదక్ జిల్లాలో అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ దిగ్విజయంగా కొనసాగిందని జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు అన్నారు. ఆపరేషన్ ముస్కాన్ ముగింపు కార్యక్రమం గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ శాఖల సమన్వయంతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లాలో ముఖ్యంగా హొటల్లు నందు, ఇటుక బట్టీల నందు, నిర్మాణ పనుల నందు, వ్యాపార సముదాయాల నందు పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించి వారి ని తల్లిదండ్రులకు గాని సంరక్షణ గృహాలకు కానీ చేర్చి యజమానులపై తగు చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయడం జరిగింది.ముఖ్యంగా పిల్లల బాల్యం బడులకు అంకితం కావాలని, కార్మికులుగా కర్షకులుగా కొనసాగరాదని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో 140 మంది బాలలను రక్షించి తల్లిదండ్రులకు మరియు సంరక్షణ స్థలాలకు చేర్చడం జరిగిందని. జిల్లా వ్యాప్తంగా మొత్తం 90 కేసులను నమోదు చేసినట్లు, బాల కార్మికులను పనిలో ఉంచుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమం నెల రోజుల పాటు అన్ని శాఖల సమిష్టి కృషితో కొనసాగిందని, అదే విధంగా ఇక ముందు కూడా నిరంతరం బాల కార్మికుల నిర్మూలనకు కృషి చేస్తూ, బాలల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేవిధంగా జిల్లా పోలీస్ శాఖ కృషి చేసుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్, తూప్రాన్ అర్డీఓ, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ మధు సుధన్ గౌడ్ సీడీపీఓ శ్రీమతి కరుణ,చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఉప్పలయ్య మరియు హెల్త్ డిపార్ట్మెంట్ మరియు ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ వారు మరియు లేబర్ డిపార్ట్మెంట్ మరియు ఏంజిఓ సభ్యులు మరియు రెండు డివిజన్ లకు చెందిన ఆపరేషన్ ముస్కాన్ టీం లు పాల్గొన్నారు.

## ఘనంగాబిఆర్ఎస్ యువ నాయకుడు పోల నవీన్ జన్మదిన వేడుకలు

హాజరైన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి




**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూలై 31** మండలం బి ఆర్ఎస్ యువ నాయకుడు కౌడిపల్లి గ్రామానికి చెందిన పోల నవీన్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని సీనియర్ నాయకుడు దుర్గారెడ్డి గృహంలో గురువారం రోజున ఘనంగా జరుపుకున్నారు జన్మదిన వేడుకలకు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరయ్యారు ఎమ్మెల్యే సునీత రెడ్డి సమక్షంలో పోల నవీన్ కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు నవీన్ కు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి స్వీట్లు తినిపించారు ఈ సందర్భంగా సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నవీన్ మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని తెలిపారు అనంతరం నవీన్ ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో టిఆర్ఎస్ ప్రముఖులు దుర్గారెడ్డి మహిపాల్ రెడ్డి కాంతారావు నాయికోటి రాజు ప్రతాప్ గౌడ్ సందీప్ కిషోర్ గౌడ్ జగన్ రాష్ట్ర గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గా గౌడ్ విరామ ఉపాధ్యాయులు పుండరీకం గౌడ్ తదితరులు ఉన్నారు

## డాకూరి జోగినాథ్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన మంత్రి దామోదర




**అందోలు, జూలై 31, (ప్రజా జ్యోతి):** జోగిపేట మాజీ సర్పంచ్ డాకూర్ జోగినాథ్ వర్ధంతి సందర్భంగా గురువారం మంత్రి దామోదర రాజనర్సింహ నివాళులు అర్పించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చిత్రపటానికి కూతురు త్రిషా దామోదర తో కలిసి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. జోగిపేట పట్టణ అభివృద్ధిలో స్వర్గీయ జోగినాథ్ పాత్ర ఎంతో కీలకం అన్నారు. పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశారు అని పార్టీకి వారు చేసిన సేవలను కొనియాడారు. స్వర్గీయ జోగినాథ్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన వారిలో ఆయన సోదరుడు జిల్లా కాంగ్రెస్ నాయకులు డాకూరి వెంకటేశం, కుమారుడు మాజీ కౌన్సిలర్ డాకూరి శంకర్, మాజీ కౌన్సిలర్ సురేందర్ గౌడ్, కోరబోయిన నాగరాజ్, పిట్ల లక్ష్మణ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ చిట్యాల మధు, డాకూరి శ్రీనివాస్, శేఖర్, నందు, అనిల్, సందీప్ గౌడ్, చాపల యాదయ్య, రంగ సురేష్, కొత్త శీను, శీను, చిన్న, మైనారిటీ నాయకులు గోహేర్ అలీ, అక్బర్, కాజా, సైలాన్, అబ్బాస్ తగితరులు పాల్గొన్నారు.

# పట్టదారుల వివరాలను పారదర్శకంగా ఎంక్వయిరీ చేయాలి






రెండు రోజుల్లో రిపోర్ట్ అందించాలి

రాష్ట్ర సిసిఎల్ఎ..కమిషనర్ లోకేష్ కుమార్, సర్వే సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**సంగారెడ్డి , జూలై 31, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** రీసర్వే చేసిన పట్టాదారుల వివరాలు, పహానీలోని వివరాలపై పారదర్శకంగా ఎంక్వయిరీ చేయాలని రాష్ట్ర సిసిఎల్ఎ, కమిషనర్ లోకేష్ కుమార్ , సర్వే సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు లు ఆయా జిల్లా కలెక్టర్ లను ను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సిసిఎల్ఏ సర్వే సెటిల్మెంట్ కమిషనర్ లోకేష్ కుమార్ హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) మాధురి , ఏడి ఎస్ ఎల్ ఆర్ ఐనేష్ ఆర్డీవో పాండు, , పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ షాహీద్ నగర్ గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ చేపట్టిన (రీ-సర్వే) కు సంబందించి ఎంజాయ్ మెంట్ రికార్డుల ప్రకారం భూముల భూముల సర్వే నిర్వహించాలన్నారు . సర్వేలో వచ్చిన వివరాలు పాత రికార్డులతో సరిగా ఉన్నాయా హెచ్చు తగ్గులు ఉన్నాయా అన్న వివరాలు నమోదు చేయాలన్నారు. సర్వేలో గ్రామాలలోని ప్రభుత్వ భూములు, ఇప్పటివరకు ఎవరు క్లెయిమ్ చేయని భూముల వివరాలు, గ్రామంలోని సర్వే నంబర్ల మొత్తం విస్తీర్ణం, రోడ్ల విస్తీర్ణం అటవీ శాఖ భూముల విస్తీర్ణం, ఇతర ప్రభుత్వ శాఖల భూముల విస్తీర్ణం వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పైలట్ ప్రాజెక్ట్ కింద (రీ-సర్వే)కు సంబంధించి అధికారులకు పలు, సూచనలు సలహాలు అందజేశారు. పైలట్ ప్రాజెక్ట్ కింద (రీ-సర్వే)కు సంబంధించి, రీ సర్వే చేసిన పట్టాదారుల వివరాలు.. పహానీలోని వివరాలు ఎంక్వైరీ చేసి 2 రోజుల్లో రిపోర్ట్ సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు. భూ సమస్యల పరిష్కారానికి సంబంధించి అధికారులు పూర్తి పారదర్శకంగా, చట్టం ప్రకారం. నిబంధనల మేరకు వ్యవహరించాలని కమిషనర్ పేర్కొన్నారు. ఎక్కడా నిర్లక్ష్యం వహించినా అధికారులదే పూర్తి బాధ్యత అని, ఇందుకు బాధ్యతయుతంగా పనిచేయాలని కమిషనర్ ఆదేశించారు.

# విద్యార్థుల మేధస్సును వెలికితీయడానికి డిజిటల్ తరగతులు నిర్వహించాలి



... జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

-విద్యార్థులకు డిజిటల్ క్లాసునుబోధించిన కలెక్టర్

**సంగారెడ్డి ,జూలై 31 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** కంది మండలకేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఆకస్మికగా సందర్శించారు ఈ సందర్భముగా విద్యార్థులకు అందిస్తున్న విద్యా, ఆహారం తదితర అంశాలపై కలెక్టర్ పరిశీలించారు . ప్రభుత్వ పాఠశాలలలో సకలసదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. తరగతిలో విద్యార్థులతో కలిసి కూర్చుని ఉపాధ్యాయురాలు బోధించే విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, తాను కూడా విద్యార్థులకు డిజిటల్ తరగతిని బోధించారు. విద్యార్థుల మేధస్సును వెలికితీయడం కోసం డిజిటల్ పాఠాలు కీలకమని తెలిపారు. ఉపాధ్యాయులు ఈ దిశగా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్యం , విద్య , ఆహార నాణ్యతలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించిందని , నూతన డైట్ మెనూ ప్రకారం ప్రతి ఒక్కరికి మంచి ఆహారాన్ని అందించాలని సూచించారు, ఆహార నాణ్యతను పరిశీలించారు . పాఠశాల ఆవరణలలో క్రమం తప్పకుండా సానిటేషన్ నిర్వహిస్తూ ఉండాలని,సూచించారు. పిల్లల యొక్క మేధస్సును వెలికి తీయడం కోసం డిజిటల్ క్లాసులు నిర్వహిస్తూ ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ బడుల్లో గణనీయంగా విద్యార్థుల అడ్మిషన్లు, హాజరు శాతం పెరిగినందున అందుకు అనుగుణంగా వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని పాఠశాల ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు .

## పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

-విద్యార్థుల హాజరు శాతం పెంచాలి

-జిల్లా విద్యాధికారి రాధా కిషన్



**-వెల్దుర్తి ప్రజా జ్యోతి జూలై 31** వెల్దుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి రాధా కిషన్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమయ పాలన పాటించి విద్యార్థులకు మెరుగైన బోధనను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రార్థన సమయానికి వచ్చిన ఆయన విద్యార్థులతో కలిసి ప్రార్థన చేశారు. విద్యార్థులందరూ సమయానికి హాజరు కావాలని, హాజరు శాతం పెంచాలని తెలియజేశారు. అనంతరం ప్రతీ తరగతి గదికి వెళ్లి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు సెప్టెంబర్ ఒకటో తారీకు నుండి ప్రారంభమవుతాయని, సాయంత్రం స్నాక్స్ కూడా ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మరియు పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేరే ప్రతి పేషెంటుకు మెరుగైన వైద్య సేవలు

అందించాలి

జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**సంగారెడ్డి , జూలై 31 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేరే ప్రతి పేషెంటుకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య , వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం కంది మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా? అందరూ విధులకు హాజరయ్యారా? అని వివరాలు అడిగి తెలుసుకున్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను, సిబ్బంది హాజరు వివరాలను, క్షేత్రస్థాయిలో ఆరోగ్య సర్వే, నివేదికల రిజిస్టర్లను తనిఖీ చేశారు . ఆసుపత్రిలో రోజూ వచ్చే ఓపి పేషెంట్ల సంఖ్య, ఇన్‌పేషెంట్, ఔట్‌పేషెంట్ వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. అలాగే రోగులకు ఇచ్చే మందుల చీటీలను అర్థమయ్యే రీతిలో నెలవారీగా జరిగే డెలివరీల గణాంకాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మెడిసిన్స్ అందుబాటులో ఉండేలా చూడాలని, మందుల కొరత లేకుండా ముందుగానే సరఫరా చేసుకోవాలన్నారు. వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి, అవసరమైన సమయంలో చికిత్స అందించాలని స్పష్టంగా తెలిపారు. తనిఖీల సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగులతో కూడా కలెక్టర్ మాట్లాడారు. వారికి అందుతున్న వైద్యం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మంచి వైద్యం అందించేందుకు ప్రభుత్వ యంత్రాంగం నిబద్ధతతో పనిచేయాలని ఆమె తెలిపారు. ఈ తనిఖీలో స్థానిక వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.శ్రీ

# ప్రజారోగ్యంపై శ్రద్ధ పెట్టాలి కలెక్టర్





ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరగాలి
నిజమైన అర్హులైన పేదలకు మాత్రమే ఇల్లు కేటాయించాం...
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి.....
పరిసరాలు పరిశుభ్రత ఫ్రైడే -డ్రై డే
కచ్చితంగా అమలు కావాలి
జిల్లాలో ఎరువులు పురుగు మందులు కొరతలేదు
రైతులకుఎమ్మార్పీ కంటే అధిక ధరలకు ఎరువులు పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు
అల్లాదుర్గం మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**అల్లాదుర్గం జులై 31 (ప్రజాజ్యోతి)** గడి పెద్దాపూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ,ముస్లాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, గ్రామంలో శానిటేషన్ ,పశువైద్యశాల మరియు ఫర్టిలైజర్ దుకాణాలను పరిశీలించిన కలెక్టర్ ప్రజారోగ్యంపై శ్రద్ధ పెట్టాలని, నిజమైన అర్హులైన పేదలకు మాత్రమే ఇల్లు కేటాయించామని, పరిసరాల పరిశుభ్రత, ఫ్రైడే డ్రైడే కచ్చితంగా అమలు కావాలని, జిల్లాలో ఎరువులు పురుగు మందులు కొరకు లేదని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. గురువారం అల్లాదుర్గ్ మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ ముందుగా గడి పెద్దాపూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను పరిశీలించారు. స్టోర్, రక్త పరీక్ష గది, ఓపి రిజిస్టర్. పరిశీలించారు. జ్వరాలు ప్రబలిన ప్రాంతాల్లో ఆరోగ్య శిబిరాల నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి రోజు ఎంతమంది రోగులు వైద్య సేవలకు వస్తున్నారని వైద్యుల ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముస్లాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద లబ్దిదారులకు నీడ కల్పించాలనే గొప్ప ఉద్దేశ్యం తో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునే విధంగా లబ్దిదారులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. త్వరిత గతిన ఇండ్లు నిర్మించుకొని సొంతింటి కల నెరవేర్చుకోవాలని అన్నారు. గ్రామాలలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఫ్రైడే-డ్రై డే ఖచ్చితంగా అమలు చేయాలని , కలెక్టర్ పలు సూచన చేశారు. ఫర్టిలైజర్ దుకాణాన్ని పరిశీలించారు.దుకాణదారులు నిబంధనలు పాటించాలని అన్నారు. స్టాకు రిజిస్టర్లు, కొనుగోలు చేసిన రైతులకు ఇస్తున్న రసీదులు పరిశీలించారు. ఎరువుల స్టాకు వివరాల బోర్డులు, ధరలు పట్టికను పరిశీలించారు. పట్టా లేని రైతులకు ఆధార్ ఆధారంగా అవసరం మేరకు యూరియా ఇవ్వాలని సూచించారు. ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువులను దారి మళ్లించినా, బ్లాక్ చేసినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేయడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు జిల్లాలో పశుసంపద ఆరోగ్య పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించేందుకు జిల్లా కలెక్టర్ ముసలాపూర్ పశువుల ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల స్టాక్, వాక్సిన్ నిల్వలు, తదితర అంశాలను ఆయన పరిశీలించారు. పశువులకు అందించాల్సిన టీకాలు (వాక్సిన్లు) సమయానికి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.పశువుల ఆరోగ్య పరిరక్షణతో పాటు రైతుల ఆర్థికాభివృద్ధి కూడా కొనసాగుతుందని పేర్కొన్నారు. అలాగే, అవసరమైన మందులు, టీకాలు అందుబాటులో ఉండేలా ముందస్తుగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పదవి విరమణ పొందిన ఎంఈఓ కి ఘన సన్మానం

-జిల్లా విద్యాధికారి రాధా కిషన్
-ప్రధానోపాధ్యాయులు సాంబయ్య



**-వెల్దుర్తి ప్రజా జ్యోతి జూలై 31** మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలో మండల విద్యాధికారిగా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన అరికెల యాదగిరిని ఘనంగా సన్మానించారు. స్థానిక ఉన్నత పాఠశాలలో గురువారం పదవీ విరమణ పొందిన మండల విద్యాధికారి యాదగిరిని జిల్లా విద్యాధికారికి రాధా కిషన్ తో పాటు స్థానిక ఉపాధ్యాయులు వేరువేరుగా పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ 38 సంవత్సరాలుగా ఎనలేని సేవ చేసిన యాదగిరి ఒక లైబ్రరీగా ఉపయోగపడుతూ అందరి విద్యార్థులకు, వారి జీవితంలో వెలుగు నింపిన మహోన్నతమైన వ్యక్తి అని, ఉపాధ్యాయులకు కూడా మార్గ నిర్దేశం చేస్తూ, మండలంలోని ఉపాధ్యాయులను ఏకతాటిపై తీసుకురావడానికి కృషి చేసిన వ్యక్తి యాదగిరి అని కొనియాడారు . ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన మూర్తి , అసిస్టెంట్ స్టాటికల్ ఆఫీసర్ నవీన్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, నర్సింహారెడ్డి, వెంకటస్వామి, అర్చన, అమూల్య, సునిత, పద్మజా, జయసుధ, రాము, వెంకట్ రెడ్డి, ధనరాజ్, మహేష్, రాజులు పాల్గొన్నారు.

## కోహీర్ మునిసిపల్ కార్యాలయ ఆవరణలో మండల ప్రజలకు చట్టాలపై అవగాహన సదస్సు

లి సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జి. కవిత దేవి



**జహీరాబాద్, జూలై 31( ప్రజా జ్యోతి న్యూస్ )** మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి ఆధ్వర్యంలో కోహీర్ మునిసిపల్ కార్యాలయ ఆవరణలో మండల ప్రజలకు చట్టాలపై అవగాహన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. కవిత దేవి నిర్వహించి మండల ప్రజలకు ముఖ్యమైన అంశాల పై అవగాహన కల్పించారు. న్యాయ మూర్తి మాట్లాడుతూ ప్రామిసరీ నోట్ లో తీసుకోవలసిన జాగ్రత్తలు, వివాహల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, భూ తగాదాల నివారణ, గృహ హింస, డోమెస్టిక్ వైయలెన్స్ యాక్ట్, మోటార్ వాహనాల చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనెల్ జస్టిస్ యాక్ట్, ఉచిత న్యాయసేవా సహాయంపై వివరించారు. నిత్యజీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదుర్కోకుండ ఉండడానికి, ఒకవేళ సమస్యలు ఎదురైతే వాటిని అధిగ మించడానికి చట్టాలు తోడ్పాడుతాయని సూచించారు. మహిళలపట్ల, బాలికల పట్ల ఎవరైనా దురుసుగా ప్రవర్తించిన, వారు కఠిన శిక్షలకు లోనవుతారనితెలియజేశారు. మండల ప్రజలందరూ చట్టాలను గౌరవిస్తూ, అవసర మైతే తోటి వారికి తెలియజెప్పాలని సూచించారు. మీ చుట్టు బాల్య వివాహా బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే 1098 కి ఫోన్ ద్వారా తెలుప వచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచ బడతాయని తెలియజేసారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించ వచ్చని తెలిపారు. కార్యక్రమంలో న్యాయ వాదులు సోమశేఖర్, జగన్, తుల్జరాం, జనార్దన్, శివ కుమార్, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్, మండల ప్రజలు పాల్గొన్నారు.

## శేహజాద్ మెడికల్ ప్రారంభోత్సవం



**జహీరాబాద్, జూలై 31( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గంలోని భారత్ నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన శేహజాద్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్ ప్రారంభోత్సవం గురువారం భక్తిపూర్వక వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాహీరాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివలింగం, టౌన్ ఎస్ఐ, వినయ్ కుమార్, జాహీరాబాద్ రురల్ ఎస్ఐ కాశినాథ్. చరక్పల్లి ఎస్ఐ. హాజరై ఫితా కట్ చేసి మెడికల్ స్టోర్‌ను ఇన్స్పెక్టర్ శివలింగం గారు మాట్లాడుతూ భారత్ నగర్ ప్రజలు అందు బాటులో ఉండేలా పెట్టడం వలన కాలని వాసుల తరుపున పోర్ప్రొరేటర్ కీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటూ అభినందించారు స్థానిక ప్రజలు పెద్దఎత్తున హాజరై ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు. అద్భుతమైన సేవలతో ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని యజమాని శేహజాద్ తెలిపారు. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా కొంత మేరకు స్థానిక జనానికి ఉచిత మెడిసిన్ ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఐ కార్యదర్శి రామచందర్. అబ్జల్, తదితరులు పాల్గొన్నారు

# మండలంలోని పాఠశాలలను సందర్శించిన జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు.



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని కుతుబ్బాయి పాఠశాల, బ్రహ్మంగారి తాండ పాఠశాల, తమ్మల్ బాయి తాండా, కస్తూర్బా పాఠశాలలు సంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు సందర్శించి మూతబడిన పాఠశాలలను అక్కడి అంగన్వాడి టీచర్లను అడిగి తెలుసుకోగా వారు ఐదు సంవత్సరాల లోపు పిల్లలు ప్రభుత్వ పాఠశాల మల్కాపూర్ లో చేరినారని, ఒక విద్యార్థి ప్రైవేటు పాఠశాలకు వెళుతున్నారని, అదేవిధంగా బ్రహ్మంగారి తండాలో ఐదు మందిలో ఒకరు తమల బాయితండాలో ఒక విద్యార్థి, నలుగురు విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల చేరినారని అంగన్వాడి టీచర్లు అన్నారు. తమ్మలబ్బాయి తాండ లో ఉపాధ్యాయుల బోధనలను, వర్క్ బుక్స్ లు, నోటు పుస్తకాలు, టీచింగ్ డైరీలు, తల్లిదండ్రుల సమావేశాలు రిజిస్టర్ ను ఎఫ్ ఎల్ న్ పరిశీలించి ఉపాధ్యాయులు బాగా చేశారని వారిని అప్రిషియేట్ చేయడం జరిగినది. అదేవిధంగా కే జీ బీ వి కొండాపూర్ పాఠశాలలోని పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులతో చదివే విధంగా కొనసాగుతున్నది అడిగి తెలుసుకున్నారు. వంటశాలను, కిచన్ గార్డెన్, స్టోరేజ్ రూమ్,మెను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యార్థి కార్య వెంకటేశ్వర్లు మండల విద్యాధికారి దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# జనహిత పాదయాత్రను జయప్రదం చేద్దాం

-అందోలు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్



**అందోలు, జూలై 31, (ప్రజాజ్యోతి):** నేడు ఆందోల్ లో జరిగే జనహిత పాదయాత్రను జయప్రదం చేద్దాం అని అందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ జనహిత పాదయాత్ర అందోల్ లోని సంగుపేట నుండి జోగిపేట వరకు కొనసాగుతుందని అన్నారు. సాయంత్రం 5గంటలకు పాదయాత్ర సంగుపేట నుండి ప్రారంభం అవుతుందని, ఈ జనహిత పాదయాత్ర ను జయప్రదం చేయడానికి మన అభిమాన నాయకుడు మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు యువజన విభాగం భారీ సంఖ్యలో తరలిరావాలని అన్నారు. ప్రజా పాలనలో భాగంగా ప్రజల వద్దకు కాంగ్రెస్ సంక్షేమాన్ని తీసుకెళ్లేందుకు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ పాదయాత్ర, శ్రమదానం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ విజయభేరి మోగించడమే లక్ష్యంగా కొనసాగుతున్న ఈ పాదయాత్రను జయప్రదం చేయడం మనందరి బాధ్యతగా భావించి భారీ సంఖ్యలో యువకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# హైవేల మీద కాదు.. పాదయాత్ర పల్లెల్లో చేయండి

- -చౌటకూర్ నుంచి పోసానిపల్లి వెళ్లే రోడ్డు చెరువును తలపిస్తుంది
- -మంత్రి నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నం
- -గత ప్రభుత్వం చేసిన తప్పిదాలే ఇప్పుడు జరుగుతున్నాయి
- -ప్రజా సమస్యలు తెలియాలంటే పాదయాత్ర రూటు మార్చండి
- -భారతీయ జనతా పార్టీ చౌటకూర్ మండల అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్



**అందోలు, జూలై 31, (ప్రజాజ్యోతి):** రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు నేడు అందోలులో చేపట్టే పాదయాత్ర హైవేల మీద కాదు పల్లెల మీదుగా పాదయాత్ర చేయాలని భారతీయ జనతా పార్టీ చౌటకూరు మండల అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. పాదయాత్ర హైవే మీదుగా కొనసాగితే పల్లె వాసుల సమస్యలు తెలియవని అన్నారు. ఆందోల్ నియోజకవర్గంలోని చౌటకూర్ నుండి పోసానిపల్లి వెళ్లే రోడ్డు చెరువును తలపిస్తుందని, ఇలాంటి ప్రజా సమస్యలు తెలియాలంటే మీనాక్షి నటరాజ్ పాదయాత్ర రూట్ మార్చాలని కోరారు. గతంలో రోడ్డు బాగు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను కలిసి మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలనే ఈ ప్రభుత్వం కొనసాగిస్తుందని విమర్శించారు. ప్రభుత్వము ఏర్పడి రెండేళ్లు దగ్గరపడినా ఆందోలు నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని, రోడ్లు బాగా లేక పల్లెలకు వచ్చే బస్సులు రావడంలేదని, విద్యార్థులు, ప్రయాణీకులు అవస్థలు పడుతున్నారని అన్నారు. ప్రజా సమస్యలపై స్పందించి వెంటనే రోడ్డు సదుపాయం సరిగా లేని గ్రామాలకు రోడ్లు వేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మంత్రి కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షులు రాజు, బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్ శివ కుమార్, మండల్ కార్యవర్గ సభ్యులు గోపి యాదవ్, దళిత మోర్చా అధ్యక్షులు రామకృష్ణ, బీజేపీ నాయకులు సతీష్ తదితరులు పాల్గొన్నారు

## జనహిత పాదయాత్రను విజయవంతం చేయాలి

లి డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జ్ రాజిరెడ్డి



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జనహిత పాదయాత్రను పార్టీ నాయకులు కార్యకర్తలు విజయవంతం చేయాలని మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నర్సాపూర్ లోని పార్టీ క్యాంప్ కార్యాలయంలో విలేకరులలో సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. ప్రజా పాలనలో భాగంగా ప్రజల వద్దకు కాంగ్రెస్ సంక్షేమాన్ని తీసుకెళ్లేందుకు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సంయుక్తంగా పాదయాత్ర శ్రమదానం కార్యక్రమం ఆగస్టు 1 సాయంత్రం ప్రారంభం కానుందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు నేటి సాయంత్రాన మూడుగంటలకు ఆందోల్ నియోజకవర్గం లోని సంగుపేట చౌరస్తా నుండి పది కిలోమీటర్ల వరకు పాదయాత్ర చేపట్టనున్నారు. జనహిత పాదయాత్ర మొదటి దశ ముగిసిన అనంతరం కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై దృష్టి సాధించని ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, నర్సాపూర్ మాజీ ఎంపీపీలు జ్యోతి సురేష్ నాయక్, లలిత నర్సింగ్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం వెల్దుర్తి మండల అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, నవీన్ గుప్త, సుధాకర్, నర్సాపూర్ మండల మహిళా నాయకురాలు వినోద, నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, దాడిగా నరేష్,రామ గౌడ్, నర్సాపూర్ మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్, యూత్ కాంగ్రెస్ నాయకులు మణిదీప్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనారు

## బాల కార్మికులతో పనులు చేయిస్తే కఠిన చర్యలు

రాయపోల్ ఎస్సై మానస



**రాయపోల్ జూలై 31 ప్రజా జ్యోతి.** బాల కార్మికులతో పనులు చేయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాయపోల్ ఎస్సై మానస హెచ్చరించారు. ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా గురువారం రాయపోల్ మండల పరిధిలోని రాంసాగర్ గ్రామములో గల ప్రీమియం చిక్ ఫీడ్ సంస్థ యందు తనిఖీ నిర్వహించగా అందులో పని పనులు చేయిస్తున్న ఐదుగురు బాలకార్మికులను విముక్తి కల్పించి, అట్టి సంస్థ యజమానులు అయిన సత్యేంద్ర కుమార్ , సమాధాన్ తాత్యాబు లపై అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ పాతూరి జ్యోతి గారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రాయపోల్ ఎస్సై మానస పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బాల కార్మికులను పనిలో పెట్టుకొని చేయించుకుంటే వ్యాపారాలపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎవరైనా బాల కార్మికులను పనిలో పెట్టుకోవద్దని ఎస్సై మానస పేర్కొన్నారు

# బీసీలను మోసగించేందుకు కాంగ్రెస్, బీజేపీ కుట్రలు

బీఆర్ఎస్ పార్టీ నాయకులు దాచరం కనకయ్య

**జగదేవపూర్ : జూలై 31(ప్రజాజ్యోతి)**బీసీ రిజర్వేషన్ల పెంపు అంశంలో కాంగ్రెస్, బీజేపీ కుట్రలకు పాల్పడుతున్నాయని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచరం కనకయ్య విమర్శించారు. ఓవైపు బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపిన రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు ఆర్డినెన్సు గవర్నర్కు పంపడం ద్వారా బీసీలను మోసగిస్తోందన్నారు.గురువారం మండల కేంద్రము లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ధాచారం కనకయ్య మాట్లాడారు. ఒకే అంశంపై బీసీ బిల్లు పెండింగులో ఉండగా, ఆర్డినెన్సు ఆమోదం సాధ్యం కాదనే విషయం అందరికీ తెలుసన్నారు. రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, రిజర్వేషన్ల పెంపును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చితేనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు అంశాన్ని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలన్నదే బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. చట్ట సభల్లో బీసీ రిజర్వేషన్ల పెంపునకు సంబంధించి గతంలోనే కేసీఆర్ ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం కేంద్రానికి పంపిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత యూరియా కోసం అన్నదాతలకు కష్టాలు తప్పడం లేదు అని నిత్యం ఎరువుల దుకాణాల వద్ద పడికాపులు కాస్తున్నారని అన్నారు, యూరియా వస్తుందని తెలుసుకున్న రైతులు ఉదయం నుంచే బారులు తీరుతున్నారని ఒక బస్తా కోసం గంటల తరబడి వేచి ఉండవలసిన దుస్థితి ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో



నెలకొంది అని ఆయన పేర్కొన్నారు.దలిక్కర్ మీద ఉన్న శ్రద్ధ పాఠశాలలపై లేదని మండిపడ్డారు , గ్రామాలలో మద్యం ఏరులై పారించడమేనా ప్రజా పాలన అంటూ ప్రశ్నించారు, ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకున్న పాపాన పోలేదని పాఠశాలలో అనేక సమస్యలు రాజ్యం వెలుతున్నాయనీ అన్నారు. గ్రత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతే రాజు అనే విధంగా మాజీ సీఎం కేసీఆర్ రైతులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ అని కొనియాడారు. అదే కాంగ్రెస్ హయాంలో రైతులు రోడ్డెక్కిన పరిస్థితి నెలకొంది అని చెప్పారు, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు రాజు గౌడ్, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీను, మండల యూత్ విభాగం అధ్యక్షులు కబడ్డీ బాలకృష్ణ, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# మనుషులంతా సమానమే

రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఫాహద్

కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మరాఠి కృష్ణమూర్తి

**జగదేవపూర్ :జూలై 31(ప్రజాజ్యోతి)** మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఫాహద్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన పౌర హక్కుల దినం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ షాహిద్ మాట్లాడుతూ మనుషులంతా సమానమేనని భారత రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులు కులమత బేధాలు లేకుండా మనుషులంతా సమానంగా ఉండాలని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులు ఆటంకం కలిగిస్తే దానికి తగిన శిక్షలు ఉంటాయని అన్నారు. ఈ సమావేశానికి కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మరాఠి వివక్షత ఘటనలు చాలా జరుగుతున్నాయని అన్నారు. కుల వివక్షత పాటించిన వారిపై కేసులు నమోదు చేశారు. అని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులు అందరికి



సమానమేనని కులం వివక్షత చూపరాదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో, హెడ్ కానిస్టేబుల్ జనార్ధన్, వీఆర్ఏలు మన్నె సత్యం, మహేష్, సాయి, హరి, పెద్దులు మాజీ సర్పంచ్ బి ఆర్ ఎస్ నాయకులు శ్రీశైలం సత్యనారాయణ దళిత సంఘాల నాయకులు ఉప్పలయ్య రమేష్ నర్సింలు అంజయ్య స్వామి పోచయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు జీవ వైవిధ్యం పాఠ్యాంశాలు బోధించాలి

దౌల్తాబాద్ ఎంఈఓ గజ్జెల కనకరాజు

రాయపోల్ 31 ప్రజా జ్యోతి.పాఠశాలలో విద్యార్థులకు జీవ వైవిధ్యం పాఠ్యాంశాలను కూడా బోధించాలని దౌల్తాబాద్ మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండలంలోని హిందూ ప్రియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమికోన్నత స్థాయి కాంప్లెక్స్ సమావేశం జీవశాస్త్రం సబ్జెక్టు పై నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గజ్జల కనకరాజు మాట్లాడుతూ విద్యార్థి కేంద్రీకృతంగా విద్యా బోధన జరగాలి ప్రతి సబ్జెక్టులో విద్యార్థులకు



పూర్తి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. జీవవైవిధ్యంలోని మార్పులను ఎప్పటికప్పుడు విద్యార్థులకు నేర్పించాలని. విద్యార్థులకు సబ్జెక్టు భారంగా అనిపించకుండా వినూత్నమైన పద్ధతుల ద్వారా విద్యా బోధన అందించాలని సూచించారు కాంప్లెక్స్ సమావేశంలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని పాఠశాల స్థాయిలో అమలుపరచాలని సూచించారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అఫ్జల్ హుస్సేన్ జిల్లా రిసోర్స్ పర్సన్ రాంప్రసాద్, మండల రిసోర్స్ పర్సన్ స్వాతి, దివాకర్ సిఆర్పిలు నగేష్, కుమార్ పాల్గొన్నారు.

# బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరం కృషి చేయాలి.

రాజ్యాంగ నేతను ఎన్నడూ మరవలేము.

ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి.



బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశ సాధన కోసం అందరం కృషి చేయవలసిన అవసరం ఉన్నదని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు.మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని ఉసిరిక పల్లి గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా చేసిన అనంతరం మండల తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం మండల శాఖ అధ్యక్షులు నీరుడి కృష్ణ,అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ప్రసంగిస్తూ స్వర్గీయ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయవలసిన అవసరం ఉన్నదని ఆయన అడుగుజాడల్లో కూడా నడిచి ఆయన నియమాలను కూడా పాటించవలసిన అవసరం ఉన్నదని ఆమె పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగ నేత బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఎన్నటికీ కూడా గుర్తుండిపోతుందని గుర్తుండి పోతుందని ఈ సందర్భంగా ఆమె అన్నారు,అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి అన్న విషయాన్ని ఆధారంగా చేసుకుని తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం ఎంతో గొప్ప విషయమని ఆమె గుర్తు చేశారు. ఉద్యోగాల్లో రిజర్వేషన్లు,వెనుకబడిన కులాల అభివృద్ధికి రిజర్వేషన్లు అవసరమని అంబేద్కర్ ఆరోజుల్లోనే రాజ్యాంగంలో పొందుపరిచారని ఈ సందర్భంగా సునీత లక్ష్మారెడ్డి గుర్తు చేశారు,దేశానికి దిశా నిర్దేశన చేసిన గొప్ప మహానీయుడు అంబేద్కర్ అని అన్నారు. ఆయన చూపిన మార్గాన్ని మనము నడుచుకోవాల్సిన అవసరం ఉన్నదని అన్నారు.మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా. మాజీ ఎంపీపీ కల్లూరు హరికృష్ణ.బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్.జిల్లా జడ్పీ మాజీ కోషన్స్ సభ్యులు ఎండి మన్సూర్. తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు దండుగల కిషన్ వారు మాట్లాడుతూ ఒక మంచి రచయిత భారతదేశానికి మార్గాన్ని చూపిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. ఆయన ఆశయ కోసం అందరం కృషిచేసి ఆయన మార్గాన్ని అనుసరించవలసిన అవసరం ఉన్నదని వారు సూచించారు. భారత రాజ్యాంగంలో బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించిన ప్రకారమే రిజర్వేషన్లు రాజ్యాంగం అమలు జరుగుతుందని వారు గుర్తు చేశారు.ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన వారిలో ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి.మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా.మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్.మాజీ ఎంపీపీ కల్లూరు హరికృష్ణ.జెడ్పి మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి మన్సూర్.తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘ ఉపాధ్యక్షులు డి కిషన్.తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘ మైనార్టీ విభాగం అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్.జిల్లా అధ్యక్షులు ఎం సుధాకర్. ప్రభుదాస్.బాలరాజు.మండల అంబేద్కర్ సంఘ అధ్యక్షులు ఎన్ కృష్ణ.బి ఆర్ ఎస్ కృష్ణారావు.సి.వీరేష్.ఎం మహేందర్ రెడ్డి. శ్రీనివాస్ గౌడ్.రాజశేఖర్ గౌడ్,పవన్ గుప్తా.అక్కముల మైసయ్య యాదవ్. ఎస్ ప్రభాకర్ రెడ్డి,మైపాల్ రెడ్డి,వాకిటి బిక్షపతి రెడ్డి.కుంట లక్ష్మణ్,మైపాల్ రెడ్డి. తదితరులు ఘనంగా నివాళు లర్పించారు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కృష్ణారావు.తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం మండల శాఖ అధ్యక్షులు నీరుడి కృష్ణ. కృష్ణారావు ను శాలువలతో ఘనంగా సన్మానించారు. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆయా గ్రామాలకు చెందిన అంబేద్కర్ సంఘం నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు